బెదిరింపులకు భయపడి
ఏ ఉద్యమం ఆగకూడదు.
నా పత్రికా ఉద్యమం అంతే !
☛ ఎడిటర్

email: aksharabhoomignt@gmail.com
RNI NO: APBIL/2011/37440
Post Regd No. GTR/90/2025-27

అక్షరభూమి
ద్విభాషా దినపత్రిక

Publishing From Guntur. Curculated at Krishna, Prakasam, East & West Godavari, Vizag, Nellore, Kurnool, Hyderabad,Tirupathi, Ananthapuram, Kadapa

విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
అక్షరభూమి
ద్విభాషా దినపత్రికకు అన్ని మండలాలకు, మున్సిపాలిటీలకు విలేఖరులు కావలెను.
బిల్లారాజు
సెల్: 72074 22333

సంపుటి : 16 సంచిక : 25 గుంటూరు ద్విబాషా దినపత్రిక (తెలుగు మరియు ఇంగ్లీష్) మంగళవారం, 24 నవంబర్ 2026 పేజీలు : 4 వెల : రూ. 2/-

2027-28 బడ్జెట్‌పై నిపుణులతో నిర్మలా సీతారామన్ సంప్రదింపులు

- పరిశోధన, అభివృద్ధి రంగాల ప్రతినిధులతో సమావేశం
- ఉన్నత విద్యారంగ నిపుణుల అభిప్రాయాల సేకరణ
- న్యూఢిల్లీలో 11వ ముందస్తు బడ్జెట్ చర్చలు
- ఆర్థిక, విద్యాశాఖల ఉన్నతాధికారుల హాజరు



మేయర్ ప్రమాణ స్వీకారాలపై టీడీపీ సమీక్ష

- మంగళగిరి కేంద్ర కార్యాలయంలో బ్యాక్ ఆఫీస్ సమావేశం
- కేంద్ర పరిశీలకులతో కలిసి పాల్గొన్న పల్లా శ్రీనివాసరావు
- మేయర్, డిప్యూటీ మేయర్ కార్యక్రమాలపై పర్యవేక్షణ
- పార్టీ నాయకులు, శ్రేణులతో సమన్వయం

మంగళగిరి, (అక్షర భూమి) : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన బ్యాక్ ఆఫీస్ సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ కేంద్ర పరిశీలకులతో కలిసి ఈ సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం జరుగుతున్న మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమాల నిర్వహణపై ప్రధానంగా సమీక్షించారు. ఆయా కార్యక్రమాలు సజావుగా జరిగేలా పార్టీ పరంగా చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాల పురోగతిని పల్లా శ్రీనివాసరావు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని పార్టీ నాయకుల నుంచి సేకరించారు. కార్యక్రమాల నిర్వహణలో ఎదురవుతున్న అంశాలు, తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర పరిశీలకులతో చర్చించారు. స్థానికంగా పార్టీ యంత్రాంగం సమన్వయంతో పనిచేసేలా సూచనలు చేశారు. - మిగతా 2లో..

అమరావతిలో థాయ్ సాంస్కృతిక కేంద్రం ఏర్పాటుకు లోకేశ్ ప్రతిపాదన

- విశాఖలో థాయ్‌లాండ్ రాయబారితో మంత్రి భేటీ
- బోధ్‌గయ తరహాలో బౌద్ధ పర్యాటక సర్క్యూట్ అభివృద్ధికి ప్రతిపాదన
- ఏఎన్ఐయూలో బౌద్ధ అధ్యయన కేంద్రానికి సహకారం కోరిన లోకేశ్
- విశాఖ--థాయ్‌లాండ్ మధ్య క్రూయిజ్ పర్యాటకానికి ప్రణాళిక



ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలపై నారా భువనేశ్వరి సమీక్ష

- ట్రస్ట్ పాలక మండలి సమావేశంలో పాల్గొన్న భువనేశ్వరి
- 2027 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగం కార్యకలాపాల పరిశీలన
- వైద్యం, విద్య, మహిళా సాధికారతపై ప్రత్యేక చర్చ
- రానున్న నెలల ప్రాధాన్య కార్యక్రమాలపై సమాలోచన



హైదరాబాద్, (అక్షర భూమి): ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ పాలక మండలి సమావేశంలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో 2027 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలో ట్రస్ట్ చేపట్టిన సేవా కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ఇప్పటివరకు నిర్వహించిన కార్యక్రమాలు, కొనసాగుతున్న సేవా కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకలాపాలు, వివిధ కార్యక్రమాల ఫలితాలపై భువనేశ్వరి సమీక్షించారు. ప్రస్తుతం కొనసాగుతున్న కార్యక్రమాలు ఎంతవరకు పురోగతి సాధించాయనే అంశాన్ని పరిశీలించారు. రానున్న నెలల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, వాటి అమలుకు ఇవ్వాల్సిన ప్రాధాన్యాలపై పాలక మండలి సభ్యులతో చర్చించారు. వైద్యం, విద్య, మహిళా సాధికారత, సమాజ సంక్షేమం వంటి ప్రధాన రంగాల్లో ట్రస్ట్ సేవలను మరింత విస్తరించడంపై సమావేశంలో దృష్టి సారించారు. అవసరంలో ఉన్నవారికి నాణ్యమైన సేవలు అందించడంతో పాటు, ఆయా రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలు లక్ష్యాలకు అనుగుణంగా కొనసాగుతున్నాయా అనే అంశాలను సమీక్షించారు. ట్రస్ట్ లక్ష్యాల సాధన కోసం పనిచేస్తున్న సిబ్బంది, నిర్వాహకులు, సహకరిస్తున్న ప్రతి ఒక్కరి కృషిని నారా భువనేశ్వరి అభినందించారు. - మిగతా 2లో..

డిసెంబర్ 15లోగా పీఎం సూర్యఘర్ లక్ష్యాలు పూర్తి చేయాలి

- సోలార్ ఏర్పాట్ల వేగం పెంచాలని సీఎండీ ఆదేశం
- ఇప్పటికే 1.58 లక్షల ఇళ్లలో సౌర విద్యుత్ వ్యవస్థలు
- ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యం
- వెండార్లు, అధికారుల సమన్వయంతో పనులు పూర్తి చేయాలి



విజయవాడ,(అక్షర భూమి): పీఎం సూర్యఘర్ పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను డిసెంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి అధికారులను, సోలార్ వెండార్లను ఆదేశించారు. పథకం అమలులో వేగం పెంచేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విజయవాడలోని ఏపీసీపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఎనిమిది జిల్లాల ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, సోలార్ వెండార్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాల వారీగా పథకం అమలు పురోగతి, ఇప్పటివరకు సాధించిన లక్ష్యాలు, ఇంకా పూర్తికావాల్సిన పనులపై సీఎండీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు సౌర విద్యుత్ సదుపాయాన్ని విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ సబ్సిడీ పథకంతో అనుసంధానంగా ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన కుటుంబాలకు ఈ పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీసీపీడీసీఎల్ పరిధిలోని 1,91,242 మంది ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు మొత్తం 382.48 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. నవంబర్ 22 నాటికి 1,58,800 ఇళ్లలో వ్యవస్థల ఏర్పాటు పూర్తయిందని, వీటి ద్వారా 317 మెగావాట్ల సామర్థ్యం అందుబాటులోకి వచ్చిందని అధికారులు వివరించారు. మిగిలిన ఇళ్లలోనూ పనులను వేగంగా పూర్తి చేయాలని సీఎండీ ఆదేశించారు. జిల్లాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని రోజువారీగా పనుల పురోగతిని పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. సోలార్ వెండార్లు అవసరమైన సిబ్బంది, పరికరాలు, ఇతర సదుపాయాలను సమకూర్చుకుని ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, నిర్దేశించిన గడువులోగా మిగిలిన ఇళ్లకు ఏర్పాటు చేయాలని తెలిపారు.

వైద్యం నుంచి వ్యవసాయం వరకు ఏఐ వినియోగం

- ప్రజాసేవల్లో వేగం, సమర్థత పెంచాలి
- డేటా ఆధారిత నిర్ణయాలతో మెరుగైన పాలన
- అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం



అమరావతి, (అక్షర భూమి) : వైద్య రంగం నుంచి వ్యవసాయం వరకు వివిధ రంగాల్లో కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకుని మెరుగైన ఫలితాలు సాధించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రభుత్వ పాలనలో భాగం చేయడం ద్వారా ప్రజలకు అందించే సేవల నాణ్యతను పెంచడంతో పాటు, సమస్యలను వేగంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖలు సంప్రదాయ పద్ధతులకు మాత్రమే పరిమితం కాకుండా, అందుబాటులోకి వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)పై సోమవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖల పనితీరు, పౌరులకు అందుతున్న సేవలు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం వంటి అంశాలపై చర్చించారు. వివిధ ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయాన్ని పెంచి, ప్రజలకు అవసరమైన సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగాల్సిన పరిస్థితులు తగ్గేలా, దరఖాస్తులు, ఫిర్యాదులు, సేవల అందజేతలో జాప్యాన్ని నివారించే విధంగా వ్యవస్థలను మెరుగుపరచాలని సూచించారు.వైద్య రంగంలో ఏఐ వినియోగం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించడం, వైద్య సేవల ప్రణాళికను మెరుగుపరచడం వంటి అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. అదే విధంగా వ్యవసాయ రంగంలో రైతులకు ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వివిధ రంగాలకు సంబంధించిన సమాచారాన్ని విశ్లేషించి, సమస్యల స్వభావాన్ని గుర్తించి, తగిన పరిష్కారాలను రూపొందించడంలో ఏఐ కీలక పాత్ర పోషించగలదని అభిప్రాయపడ్డారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించినప్పుడే దాని ప్రయోజనాలు క్షేత్రస్థాయికి చేరుతాయని అధికారులకు వివరించారు.పాలనలో డేటా ఆధారిత నిర్ణయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని చంద్రబాబు స్పష్టం చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల నుంచి అందుబాటులోకి వచ్చే సమాచారాన్ని సమగ్రంగా విశ్లేషించడం ద్వారా వాస్తవ పరిస్థితులను అంచనా వేయవచ్చని, తద్వారా నిర్ణయాలు తీసుకోవడంలో స్పష్టత పెరుగుతుందని తెలిపారు. కేవలం నివేదికలకే పరిమితం కాకుండా, సమాచారాన్ని ఉపయోగించి సమస్యలను గుర్తించడం, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టడం అవసరమని సూచించారు. ప్రజలకు అందించే పౌర సేవల్లో వేగం, పారదర్శకత, సమర్థత పెరిగేలా ఆర్టీజీఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.సమీక్షలో ఆర్టీజీఎస్ కార్యదర్శి భాస్కర్ కాటంనేని, సీఈఓ ఫ్రఖర్ జైన్‌లు సంస్థ కార్యకలాపాల పురోగతిని ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం చేపడుతున్న కార్యక్రమాలు, ప్రభుత్వ సేవల పర్యవేక్షణ, సాంకేతిక పరిజ్ఞాన వినియోగానికి సంబంధించిన అంశాలపై వివరాలు అందించారు. వివిధ రంగాల్లో ఏఐను వినియోగించుకునే అవకాశాలను గుర్తించి, ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగించే విధంగా కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. సాంకేతికతను పాలనలో సమర్థంగా అనుసంధానించడం ద్వారా ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, నాణ్యంగా ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.

ఇంట్లో వాళ్లకే న్యాయం చేయలేదు.. రాష్ట్ర ప్రజలకేం చేస్తావ్ జగన్: పల్లా శ్రీనివాస్



విజయవాడ, (అక్షర భూమి) సొంత తల్లికి, చెల్లికే న్యాయం చేయలేని వైకాపా అధ్యక్షుడు జగన్ రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తారని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. కుటుంబ వివాదాలను పరిష్కరించుకోలేక.. తెదేపాపై బురద జల్లడం తగదని ధ్వజమెత్తారు. మహిళా గౌరవం గురించి రాజకీయ వేదికలపై మాట్లాడే జగన్.. ఆచరణలో మాత్రం తల్లిని, చెల్లిని రోడ్డున పడేశారని విమర్శించారు. వ్యక్తిగత, కుటుంబ వ్యవహారాలను రాజకీయాలకు వాడుకోవడం మానుకోవాలని హితవు పలికారు. ఆస్తి వివాదాల కోసం సొంత కుటుంబ సభ్యులనే బయటకు నెట్టేయడం జగన్ వైఖరికి నిదర్శనమని ఆరోపించారు. తల్లి, చెల్లి రోడ్డుపై బాధపడుతుంటే సీసీ కెమెరాల్లో చూస్తూ ఆనందిస్తున్నారని దుయ్యబట్టారు.

ఏపీలో మరో భారీ రైల్వే ప్రాజెక్ట్‌కు టెండర్ల ఆహ్వానం



విశాఖపట్నం, (అక్షర భూమి) : ఏపీలో మరో భారీ రైల్వే ప్రాజెక్ట్‌కు దక్షిణ కోస్తా రైల్వే టెండర్లు ఆహ్వానించింది. రూ.4,299 కోట్లకు పైగా విలువైన బిక్కవోలు– దువ్వాడ మధ్య 3, 4 లేన్ల నిర్మాణానికి టెండర్లు పిలిచింది. మొత్తం 151 కి.మీ పొడవున రైల్వే ట్రాక్ నిర్మాణానికి ప్రతిపాదనలు తీసుకొచ్చింది. సామర్లకోట మీదుగా దీనిని మ్యాపింగ్ చేశారు. తుని, అనకాపల్లి స్టేషన్లను ఈ ట్రాక్ బైపాస్ చేస్తుంది. అనకాపల్లి జిల్లా కొత్తవలస వద్ద కొత్త బ్రాడ్ గేజ్ లైన్‌కు ఈ ట్రాక్‌ను అనుసంధానం చేస్తారు. నిర్మాణాలను 45 నెలల్లో పూర్తి చేయాలనే లక్ష్యంతో దక్షిణ కోస్తా రైల్వే ముందుకెళ్తోంది. విజయవాడ, విశాఖపట్నం మధ్య ప్రధాన మార్గంలో రద్దీని తగ్గించేందుకు ఇది ఎంతో సహకరిస్తుందని రైల్వేశాఖ వర్గాలు చెబుతున్నాయి. ప్రి బిడ్ కాన్ఫరెన్స్‌ను డిసెంబర్ 23న నిర్వహించాలని రైల్వే అధికారులు నిర్ణయించారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం వచ్చే ఏడాది ఫిబ్రవరి 15 వరకు టెండర్లు దాఖలు చేసుకునేందుకు అవకాశం కల్పించారు.

2027-28 బడ్జెట్‌పై నిపుణులతో నిర్మలా సీతారామన్ సంప్రదింపులు

న్యూఢిల్లీ, (అక్షర భూమి) : కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2027-28 కేంద్ర బడ్జెట్ రూపకల్పనకు సంబంధించి వివిధ రంగాల నిపుణులతో సంప్రదింపులు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా న్యూఢిల్లీలో పరిశోధన, అభివృద్ధి, ఉన్నత విద్యారంగాలకు చెందిన నిపుణులతో 11వ ముందస్తు బడ్జెట్ సంప్రదింపుల సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. రాబోయే బడ్జెట్‌లో ఆయా రంగాలకు సంబంధించిన అంశాలు, ప్రాధాన్యాలపై ఈ సమావేశంలో చర్చించారు.దేశ పరిశోధన, అభివృద్ధి రంగాల పురోగతికి అవసర మైన విధానపరమైన అంశాలు, నిధుల కేటాయింపులు, ఉన్నత విద్యా వ్యవస్థ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై నిపుణుల అభిప్రాయాలను మంత్రి స్వీకరిం చారు. పరిశోధనలకు ప్రోత్సాహం, నూతన ఆవిష్కరణలకు అవకాశాలు, విద్యారం గంలో నాణ్యత పెంపు వంటి అంశాలు ఈ సంప్రదింపుల్లో ప్రాధాన్యం సంతరించు కున్నాయి. 2027-28 కేంద్ర బడ్జెట్‌ను రూపొందించే ప్రక్రియలో భాగంగా వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులతో కేంద్ర ప్రభుత్వం ముందస్తు చర్చలు నిర్వహిస్తోంది. ఆయా రంగాల్లో ఎదురవుతున్న సమస్యలు, అభివృద్ధికి అవసరమైన చర్యలు, భవిష్యత్తు అవసరాలను గుర్తించి బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యం కల్పించే ందుకు ఈ సమావేశాలు దోహదపడనున్నాయి.ఈ సమావేశానికి ఆర్థిక వ్యవహారాల శాఖ, కేంద్ర విద్యాశాఖ, బయోటెక్నాలజీ విభాగాలకు చెందిన కార్యదర్శులు హాజరయ్యారు. భారత ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారు కూడా పాల్గొన్నారు.



సంబంధిత శాఖల ఉన్నతాధికారులు నిపుణులతో జరిగిన చర్చల్లో భాగస్వాముల య్యారు. పరిశోధన, అభివృద్ధి, ఉన్నత విద్యారంగాలకు చెందిన నిపుణులతో నిర్వహించిన ఈ 11వ సంప్రదింపుల సమావేశం ద్వారా బడ్జెట్ రూపకల్పనకు అవసరమైన సూచనలు, అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం సేకరించింది. రాబోయే కేంద్ర బడ్జెట్‌లో ఈ రంగాల అభివృద్ధికి ఎలాంటి ప్రాధాన్యం లభిస్తుందనే అంశంపై విద్యావేత్తలు, పరిశోధకులు, సంబంధిత వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

రామలింగేశ్వర స్వామికి హోంమంత్రి అనిత ప్రత్యేక పూజలు

- కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా స్వామివారి దర్శనం
- కుటుంబ సమేతంగా ఆలయానికి వెళ్లిన హోంమంత్రి
- రుద్రాభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు
- రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థన



పాయకరావుపేట, (అక్షర భూమి) : కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా రాష్ట్ర హోంమంత్రి అనిత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం నామవరం గ్రామంలోని శ్రీ స్వయంభు రామలింగేశ్వర స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధల తో మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీక మాసంలో శివాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్న నేపథ్యంలో ఆమె దర్శనం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత స్వామివారికి నిర్వహించిన రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన అభిషేక కార్యక్రమంలో భక్తితో పూజలు చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు జరి పించారు. కార్తీక మాసంలో శివారాధనకు విశేష ప్రాధాన్యత ఉందని, ముఖ్యంగా సోమవారాల్లో శివుడిని పూజించడం భక్తులకు ఎంతో పవిత్రమైన సందర్భమని భావిస్తారు. ఈ నేపథ్యంలో నామవరం రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. హోంమంత్రి కూడా కుటుంబ సభ్యులతో కలిసి ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు అనిత తెలిపారు. ప్రజలపై శ్రీ రామలింగేశ్వర స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో శాంతి, సౌభాగ్యం, ప్రజల సంక్షేమం వెల్లివిరియాలని ప్రత్యేకంగా మొక్కుకున్నారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు కొనసాగుతు న్నాయి. నామవరం శ్రీ స్వయంభు రామలింగేశ్వర స్వామి ఆలయంలోనూ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్న హోంమంత్రి అనిత ప్రత్యేక పూజల అనంతరం ఆశీస్సులు అందుకున్నారు.

అమరావతిలో థాయ్ సాంస్కృతిక కేంద్రం ఏర్పాటుకు లోకేశ్ ప్రతిపాదన



విశాఖపట్నం, (అక్షర భూమి) : ఆంధ్రప్రదేశ్‌లో బౌద్ధ వారసత్వ ప్రాంతాలను అంతర్జాతీయ పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు థాయ్‌లాండ్ సహకారం కోరుతూ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పలు ప్రతిపాదనలు చేశారు. విశాఖపట్నంలో థాయ్‌లాండ్ రాయబారి చవనార్ట్ థాంగుసుమ్‌ఫంట్‌తో ఆయన సమావేశమయ్యారు. అమరావతిలో థాయ్ సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్రంలో బౌద్ధ పర్యాటకాన్ని ప్రోత్సహించడం, విద్యా, సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడంపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో బౌద్ధమతానికి సంబంధించిన చారిత్రక ప్రాంతాలు అనేకం ఉన్నాయని, వాటిని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని లోకేశ్ వివరించారు. బీహార్‌లోని బోధ్‌గయ తరహాలో రాష్ట్రంలో ప్రత్యేక బౌద్ధ పర్యాటక సర్క్యూట్‌ను రూపొందించాలని ప్రతిపాదించారు. అమరావతి, విశాఖపట్నం పరిసర ప్రాంతాల్లోని బౌద్ధ క్షేత్రాలను అనుసంధానిస్తూ పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు థాయ్‌లాండ్ భాగస్వామ్యాన్ని కోరారు.విద్యారంగంలోనూ ఇరు ప్రాంతాల మధ్య సహకారం పెంపొందించాలని మంత్రి సూచించారు. ఏఎన్ఐయూలో బౌద్ధ అధ్యయన కేంద్రం ఏర్పాటు చేసేందుకు థాయ్‌లాండ్ విశ్వవిద్యాలయాలు భాగస్వాములు కావాలని కోరారు. బౌద్ధ తత్వశాస్త్రం, చరిత్ర, సంస్కృతిపై పరిశోధనలు, విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలు, అంతర్జాతీయ సదస్సుల నిర్వహణకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని వివరించారు. అమరావతిలో థాయ్ సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు ద్వారా రెండు దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. విశాఖపట్నం నుంచి థాయ్‌లాండ్‌కు క్రూయిజ్ సేవలు ప్రారంభించే అవకాశాలను కూడా లోకేశ్ ప్రస్తావించారు. సముద్ర తీర పర్యాటకాన్ని అభివృద్ధి చేయడంతో పాటు అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని ప్రతిపాదించారు. విశాఖ తీర ప్రాంతంలో పర్యాటక సదుపాయాల విస్తరణ, సముద్ర ప్రయాణాల ద్వారా పర్యాటక అనుసంధానం పెంచడం వల్ల రాష్ట్రానికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను పరిశీలిస్తామని థాయ్‌లాండ్ రాయబారి చవనార్ట్ థాంగుసుమ్‌ఫంట్ హామీ ఇచ్చారు. బౌద్ధ వారసత్వం, విద్య, సంస్కృతి, పర్యాటక రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు సానుకూలత వ్యక్తం చేశారు. ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాలిస్తే ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక రంగంలో మరింత గుర్తింపు లభించే అవకాశం ఉంది.

ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలపై నారా భువనేశ్వరి సమీక్ష

సమష్టి కృషి, అంకితభావంతోనే సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. బాధ్యతాయుతంగా, మానవీయ దృక్పథంతో సేవలు అందించడంలో ప్రతి ఒక్కరూ ఇదే నిబద్ధతను కొనసాగించాలని ఆకాంక్షించారు.అవసరమైన వారికి అండగా నిలిచి, వారికి కీలకమైన సేవలను అందించడమే ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ లక్ష్యమని భువనేశ్వరి స్పష్టం చేశారు. వైద్యం, విద్య, మహిళా సాధికారత, సమాజ సంక్షేమ రంగాల్లో మరింత మందికి ప్రయోజనం చేకూర్చేలా ట్రస్ట్ కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు తెలిపారు. సేవా స్ఫూర్తితో సంస్థ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు పాలక మండలి కట్టుబడి ఉందని వెల్లడించారు.

వైఎస్సార్ జిల్లాలో నామినేషన్ సందర్భంగా ఉద్రిక్తత

- మల్లేపల్లిలో వైసీపీ సానుభూతిపరులపై దాడి
- నామినేషన్ వేసేందుకు వచ్చిన వారిపై కర్రలు, రాళ్లతో దాడి
- చివరి రోజు ఎన్నికల ప్రక్రియలో ఉద్రిక్త పరిస్థితులు
- దాడి ఘటనపై పోలీసుల తీరుపై వైసీపీ వర్గాల ఆగ్రహం



కడప, (అక్షర భూమి) : వైఎస్సార్ జిల్లాలోని మల్లేపల్లిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన వైసీపీ సానుభూతిపరులపై టీడీపీ వర్గీయులు దాడికి దిగారు. చివరి రోజు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకోవడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇరువర్గాల మధ్య పరిస్థితి ఆందోళనకరంగా మారినట్లు సమాచారం. నామినేషన్ వేసేందుకు వచ్చిన వైసీపీ సానుభూతిపరులను లక్ష్యంగా చేసుకుని కొందరు కర్రలు, రాళ్లతో దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ పరిణామంతో అక్కడికి వచ్చిన వారిలో భయాందోళనలు నెలకొన్నాయి. నామినేషన్ల దాఖలు కోసం వచ్చిన అభ్యర్థులు, వారి మద్దతుదారులు ఒక్కసారిగా చోటుచేసుకున్న ఘటనతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చివరి రోజు నామినేషన్ల స్వీకరణ సమయంలోనే ఈ ఘటన జరగడం ఎన్నికల ప్రక్రియపై ప్రభావం చూపింది. గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడటంతో స్థానికంగా ఆందోళన నెలకొంది. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన వారిపై దాడి జరిగిందన్న ఆరోపణలు రాజకీయంగా కూడా చర్చనీయాంశమయ్యాయి.ఈ ఘటన జరుగుతున్న సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని వైసీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. దాడిని అడ్డుకునేందుకు తగిన చర్యలు తీసుకోలేదని విమర్శిస్తున్నాయి. అయితే ఘటనకు సంబంధించి పోలీసుల అధికారిక వివరణ, దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి స్పందన తెలియాల్సి ఉంది. పంచా యతీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకునేలా అధికారులు భద్రత కల్పించాల్సిన అవసరం ఉంది. మల్లేపల్లిలో చోటుచేసుకున్న ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధిత వర్గాలు కోరుతున్నాయి. దాడి ఆరోపణలపై అధికారిక వివరాలు వెల్లడైతే ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం స్పష్టమయ్యే అవకాశం ఉంది.

మేయర్ ప్రమాణ స్వీకారాలపై టీడీపీ సమీక్ష



మేయర్లు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమాలు పట్టణ స్థానిక సంస్థల పాలనలో కీలకమైనవిగా పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో కార్యక్రమాల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు సమన్వయానికి ప్రాధాన్యత ఇచ్చారు. ఆయా ప్రాంతా ల్లో పార్టీ తరఫున బాధ్యతలు నిర్వహిస్తున్న నాయకులతో సమావేశం ద్వారా సమాచార మార్పిడి కొనసాగించారు. పార్టీ శ్రేణులు, సంబంధిత నాయకులతో సంప్రదింపులు జరుపుతూ కార్యక్రమాల పరిస్థితిని తెలుసుకున్నారు. కేంద్ర పరిశీలకుల నుంచి అందిన సమాచారాన్ని సమీక్షిస్తూ అవసరమైన మార్గనిర్దేశం చేశారు. వివిధ ప్రాంతాల్లో ప్రమాణ స్వీకార కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, పురోగతిపై సమావేశంలో దృష్టి సారించారు. పార్టీ నాయకత్వం నుంచి అందిన సూచనల మేరకు స్థానిక నేతలు సమన్వయంతో వ్యవహరించేలా చర్యలు చేపట్టారు.మంగళగిరి కేంద్ర కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ సమీక్ష ద్వారా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పట్టణ స్థానిక సంస్థల ప్రమాణ స్వీకార కార్యక్రమాలపై పార్టీ నాయకత్వం పర్యవేక్షణ కొనసాగించింది. పల్లా శ్రీనివాసరావు కేంద్ర పరిశీలకులు, స్థానిక నాయకులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ కార్యక్రమాల పురోగతిని తెలుసుకున్నారు. పార్టీ యంత్రాంగం మధ్య సమన్వయం కొనసాగిస్తూ కార్యక్రమాల నిర్వహణను పర్యవేక్షించారు.

రేణిగుంటలో పురాతన ఆంజనేయస్వామి ఆలయం కూల్చివేత

- వెయ్యేళ్ల చరిత్ర కలిగిన అభయ ఆంజనేయస్వామి ఆలయం తొలగింపు
- రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కూల్చివేత చర్యలు
- పనులను అడ్డుకునేందుకు ప్రయత్నించిన భూమన కరుణాకరరెడ్డి
- చంద్రబాబు, పవన్‌పై మాజీ టీటీడీ చైర్మన్ విమర్శలు



తిరుపతి, (అక్షర భూమి) : తిరుపతి జిల్లా రేణిగుంట మండలం ఆంజనేయపురంలో పురాతన అభయ ఆంజనేయస్వామి ఆలయం కూల్చివేత వ్యవహారం రాజకీయ వివాదానికి దారితీసింది. వెయ్యేళ్ల చరిత్ర కలిగిన ఆలయాన్ని కడప--రేణిగుంట జాతీయ రహదారి 716 విస్తరణ పనుల్లో భాగంగా తొలగించే చర్యలు చేపట్టడంపై టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకరరెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆలయాన్ని పరిరక్షించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పటికీ కూల్చివేతకు పూనుకోవడం సరికాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణ పేరుతో ఆలయాన్ని తొలగించే పనులు జరుగుతున్న విషయం తెలుసుకున్న భూమన కరుణాకరరెడ్డి అక్కడికి చేరుకుని కూల్చివేత చర్యలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. జాతీయ రహదారి నిర్మాణ రూపకల్పనలో మార్పులు చేసే అవకాశం ఉన్నప్పటికీ ఆలయాన్ని తొలగించాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. పురాతన ఆలయాన్ని కాపాడేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించకుండా ఈ నిర్ణయం తీసుకోవడంపై అభ్యంతరం తెలిపారు.ఈ ఆలయం పల్లవ రాజుల కాలం నాటిదని, అగస్త్య మహాముని, అన్నమయ్య వంటి ప్రముఖులు ఇక్కడ స్వామివారిని పూజించినట్లు భూమన పేర్కొన్నారు. ఆధ్యాత్మికంగా, చారిత్రకంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ఆలయాన్ని తొలగించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆలయం కారణంగానే ఆంజనేయపురం గ్రామానికి ఆ పేరు వచ్చిందని గుర్తుచేశారు. ఇలాంటి చారిత్రక కట్టడాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై భూమన విమర్శలు గుప్పించారు. సనాతన ధర్మ పరిరక్షణ గురించి మాట్లాడుతున్న పవన్ కల్యాణ్‌కు పురాతన హిందూ ఆలయాల కూల్చివేతలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. హిందూ ఆలయాల పరిరక్షణ విషయంలో చంద్రబాబు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. ఆలయాన్ని కాపాడే అవకాశం ఉన్నప్పటికీ తొలగింపు చర్యలు చేపట్టడం ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించేలా ఉందని వ్యాఖ్యానించారు.రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనుల పేరుతో చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన ఆలయాల ఉనికికి ముప్పు కలగకూడదని భూమన కరుణాకరరెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి పనులతో పాటు వారసత్వ సంపద పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఆలయాన్ని కాపాడేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాల్సి ఉందని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం స్పందించి ఆలయ పరిరక్షణకు తీసుకున్న చర్యలపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

పిఠాపురం మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నికలో రసాభాస

పిఠాపురం: కాకినాడ జిల్లా పిఠాపురం మున్సిపల్ ఎన్నికలో వివాదం నెలకొంది. తొలుత పార్టీ తరఫున జనసేన వైస్ ఛైర్మన్ అభ్యర్థి బొజ్జ వెంకటేశ్వరరావును తెదేపా కౌన్సిలర్ శివాల పాపారావు ప్రతిపాదించగా.. మరో జనసేన కౌన్సిలర్ మాగాపు బుజ్జి బలపరిచారు. 36 మంది కౌన్సిలర్లలో బొజ్జ వెంకటేశ్వరరావుకు ఐదుగురు మాత్రమే చేతులు ఎత్తి మద్దతు తెలిపారు. ఆ సమయంలో బొజ్జ వెంకటేశ్వరరావుకు మద్దతు తెలపాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరగా.. ఎవరూ స్పందించలేదు. ఇంతలో మరో జనసేన కౌన్సిలర్ ఆగంటి ప్రభాకర్‌రావు జనసేన కౌన్సిలర్ పిండి సంధ్యను వైస్‌ఛైర్మన్‌గా ప్రతిపాదించగా.. అదే పార్టీకి చెందిన మరో కౌన్సిలర్ రెడ్డెం రామారావు బలపరిచారు. ఈ క్రమంలో బొజ్జ వెంకటేశ్వరరావు, రెడ్డెం రామారావు పరస్పర విమర్శలు చేసుకోవడంతో వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సమావేశ హాల్ నుంచి బయటకు వచ్చి మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబుతో మంతనాలు సాగించారు. దీంతో ఆగంటి ప్రభాకర్‌రావును రెడ్డెం రామారావు బయటకు తీసుకెళ్లి బుజ్జగించారు. ఎట్టకేలకు చర్చలు సఫలం కావడంతో ఆగంటి ప్రభాకర్‌రావు కౌన్సిల్ హాల్‌లోకి వచ్చి పిండి సంధ్య ప్రతిపాదనను వెనక్కి తీసుకున్నారు. దీంతో బొజ్జ వెంకటేశ్వరరావు వైస్‌ఛైర్మన్‌గా ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి షేక్‌మహబూబ్ షరీఫ్ ప్రకటించారు. **ఎంపీ అనుచరుడిపై దాడి** మరోవైపు ఎంపీ అనుచరుడు వీరమరెడ్డి చక్రిపై జనసేన కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. జనసేన నాయకుల్ని కాదని వైకాపా నుంచి వచ్చిన వారికి ఎంపీ అనుచరుడు మద్దతు పలుకుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారంటూ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

వినుకొండ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా చెరుకుంపాలెం షమీం ఖాన్, వైస్ చైర్మన్‌గా పెనుగొండ శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం

- ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, జడ్పీ చైర్‌పర్సన్ పుచ్చకాయల రమాదేవి
- రూ. 240 కోట్ల శాశ్వత తాగునీటి పథకంతో ప్రజల రుణం తీర్చుకుంటా: చీఫ్ విప్ జీవీ





వినుకొండ నవంబర్ 23 (అక్షర భూమి): వినుకొండ పురపాలక సంఘం నూతన కౌన్సిల్ ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో అత్యంత కోలాహలంగా, ఘనంగా జరిగింది. రిటర్నింగ్ అధికారి (ఆర్వో) సిద్ధ లింగమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకకు ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, పల్నాడు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పుచ్చకాయల రమాదేవి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

పాలకవర్గ ప్రమాణ స్వీకారం.. వైస్ చైర్మన్ ఎన్నిక

ముందుగా వినుకొండ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన చెరుకుంపాలెం షమీం ఖాన్‌తో ఆర్వో సిద్ధ లింగమూర్తి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం 36 వార్డుల కౌన్సిలర్లు దైవసాక్షిగా ప్రమాణం చేశారు. కౌన్సిల్ కోరం ఏర్పడిన తర్వాత వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను చేపట్టారు. 8వ వార్డు టీడీపీ కౌన్సిలర్ పెనుగొండ శ్రీనివాసరావు పేరును 9వ వార్డు కౌన్సిలర్ గట్టుపల్లి శ్రీనివాసరావు ప్రతిపాదించగా, 7వ వార్డు కౌన్సిలర్ పత్తి వేదవతి బలపరిచారు. సభలో మెజారిటీ కలిగిన 26 మంది కౌన్సిలర్లు ఆమోదం తెలపడంతో పెనుగొండ శ్రీనివాసరావు వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్వో ప్రకటించి, ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన పాలకవర్గ బాధ్యతలను చైర్‌పర్సన్ చెరుకుంపాలెం షమీం ఖాన్‌కు అప్పగించారు.

కాగా, వార్డు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార ఘట్టం ముగియగానే 9 మంది వైసీపీ, సీపీఐ కౌన్సిలర్లు సభ నుండి వాకౌట్ చేసి బయటకు వెళ్లిపోయారు.

పట్టణాభివృద్ధికి కృషి చేయండి: చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

నూతన పాలకవర్గాన్ని ఉద్దేశించి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రసంగిస్తూ.. వినుకొండ పట్టణ సమగ్రాభివృద్ధికి కౌన్సిలర్లందరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. వార్డుల్లో నెలకొన్న ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, సత్వర పరిష్కార దిశగా అడుగులు వేయాలని సూచించారు. వినుకొండ ప్రజల చిరకాల స్వప్నమైన శాశ్వత తాగునీటి సమస్యకు పరిష్కారంగా రూ. 240 కోట్లతో పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేసి పుర ప్రజల రుణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు. పట్టణాభివృద్ధికి తన సంపూర్ణ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, కౌన్సిల్ పరిధిలో పరిష్కారం కాని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం ద్వారా పరిష్కరిస్తానని జీవీ భరోసా ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ వార్డుల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

గుంటూరు మేయర్‌గా కోవెలమూడి లక్ష్మి అపర్ణ ప్రమాణ స్వీకారం

డిప్యూటీ మేయర్‌గా యర్రంశెట్టి రాజేష్ ఎన్నిక



గుంటూరు, నవంబర్ 23. అక్షర భూమి. గుంటూరు నగర మేయర్‌గా కోవెలమూడి లక్ష్మి అపర్ణ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా కలెక్టర్, ప్రిసైడింగ్ అధికారి సి.ఎం. సాయికాంత్ వర్మ మేయర్‌తో పాటు నగరంలోని 76 మంది కార్పొరేటర్లతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో 76 మంది కార్పొరేటర్లు హాజరై ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రక్రియ నిర్వహించగా, 64వ వార్డు కార్పొరేటర్ యర్రంశెట్టి రాజేష్ ఎన్నికయ్యారు. 24వ వార్డు కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ ఆయన పేరును ప్రతిపాదించగా, 45 మరియు 6 వ వార్డు కార్పొరేటర్లు ముత్తినేని రాజేష్, ఇర్రి సాయి బలపరిచారు. ఈ పదవికి మరెవరూ పోటీలో లేకపోవడంతో యర్రంశెట్టి రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మేయర్, డిప్యూటీ మేయర్‌తో పాటు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈసారి ప్రజల చేత నేరుగా మేయర్‌గా ఎన్నికైన కోవెల మూడి లక్ష్మి అపర్ణకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నగర అభివృద్ధిలో ప్రజాప్రతినిధులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. గుంటూరు నగర అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కార్పొరేటర్లందరితో కలిసి పనిచేయడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. నగర అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులకు పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. మరోసారి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

గుంటూరు నగరాన్ని దేశంలోనే అత్యుత్తమ కార్పొరేషన్లలో ఒకటిగా తీర్చిదిద్దడమే లక్ష్యం : గుంటూరు నూతన మేయర్ కోవెలమూడి లక్ష్మి అపర్ణ.

అనంతరం నూతన మేయర్ మాట్లాడుతూ, ప్రతిష్టాత్మకమైన గుంటూరు నగరపాలక సంస్థకు మేయర్‌గా బాధ్యతలు చేపట్టడం తనకు ఎంతో గౌరవంగా, ఆనందంగా ఉందని అన్నారు. తనపై నమ్మకం ఉంచి మేయర్‌గా సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్, బీజేపీ పెద్దలకు, కేంద్ర మంత్రి చంద్రశేఖర్ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.గుంటూరు నగర ప్రజలకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలను కల్పించడమే తన ముఖ్య ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు. గుంటూరు నగరాన్ని దేశంలోని అత్యుత్తమ నగరపాలక సంస్థల్లో ఒకటిగా తీర్చిదిద్దడం, నగరంలోని ప్రతి ఇంటికీ అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడం తమ సమష్టి లక్ష్యమని, అదే తమ ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక అని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో నగర అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొంటూ, తనకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ మరోసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, చంద్రగిరి ఏసురత్నం, శాసనసభ్యులు నజీర్ అహ్మద్, గళ్ళా మాధవి, బూర్ల రామాంజనేయులు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్, ఇతర నాయకులు తదితరులు హాజరయ్యారు.

మాచర్ల పట్టణాభివృద్ధే ధ్యేయంగా కృషి చేయాలి: ఎమ్మెల్యే జూలకంటి

ప్రమాణ స్వీకారం చేసిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు
ఎక్స్ అఫీషియో మెంబర్ గా ఎమ్మెల్యే జూలకంటి ప్రమాణ స్వీకారం
మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జూలకంటి







మాచర్ల, నవంబర్23 (అక్షరభూమి) : మాచర్ల పట్టణాభివృద్ధే ధ్యేయంగా మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు కృషి చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సూచించారు.సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురజాల ఆర్డీవో మురళీకృష్ణ అధ్యక్షతన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి నేతృత్వంలో మున్సిపల్ నూతన చైర్మన్ యెనుముల సుష్మ కేశవరెడ్డి, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్, కౌన్సిలర్లతో పాటు ఎక్స్ అఫీషియ మెంబర్ గా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. గడచిన రెండున్నర సంవత్సరాలలో పట్టణాభివృద్ధికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రూ 220 కోట్ల నిధులను మున్సిపాలిటీకి కేటాయించిందన్నారు. తద్వారా రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీటి మౌలిక వసతులు వంటి సంక్షేమ కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించామన్నారు. అలాగే మున్సిపల్ శాఖ, హ్యాండ్ మోడ్ విధానములో ప్రభుత్వం అందించిన ప్రత్యేక నిధులు ద్వారా దాదాపు పట్టణ శివారు కాలనీలో మౌలిక వసతులను ఆధునీకరించామన్నారు. ఇప్పటికే పట్టణంలో బైపాస్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, పనులు పూర్తికాగానే పట్టణ సుందరీకరణపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అలాగే అమృత స్కీం ద్వారా ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగు నీటిని అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.మున్సిపల్ నూతన చైర్మన్, కౌన్సిలర్లు ఆయా వార్డులలోని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పట్టణాభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నూతన మున్సిపల్ చైర్మన్ సుష్మా కేశవరెడ్డిని, కౌన్సిలర్లకు ఎమ్మెల్యే జూలకంటి, ఆర్డీవో మురళీకృష్ణ, ఎమ్మార్వో కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు శుభాకాంక్షలు తెలిపారు. తధానంతరం మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు తమకు అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వానికి, ఎంపీ కృష్ణదేవరాయులు, ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

యెనుముల సుష్మా కేశవరెడ్డి అనే నేను..!

- మాచర్ల మున్సిపల్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం
- ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటికి కృతజ్ఞతలు
- పట్టణాభివృద్ధికి కృషి చేస్తా
- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి





మాచర్ల, నవంబర్23(అక్షరభూమి): యెనుముల సుష్మా కేశవరెడ్డి అనే నేను మాచర్ల పట్టణాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని మున్సిపల్ నూతన చైర్మన్ గా ఆమె సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి నేతృత్వంలో గురజాల ఆర్డీవో మురళీకృష్ణ అధ్యక్షతన మున్సిపల్ నూతన చైర్మన్, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు కూటమి శ్రేణుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.భారీ ర్యాలీ అనంతరం స్థానిక కౌన్సిల్ హాల్లో వేద మంత్రాల మధ్య ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సుష్మ కేశవరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ గా తనకు అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఎంపీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అఖండ మెజార్టీతో తనను గెలిపించిన పట్టణ ప్రజలకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. కూటమి ప్రభుత్వ ఆకాంక్షల మేరకు పట్టణ అభివృద్ధికి తామంతా కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఎమ్మెల్యే జూలకంటి ఆదేశాలతో నిత్యం ప్రజలతో మమేకమై ప్రతి వార్డులోని సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఆమెకు ఎమ్మెల్యే తో పాటు ఆర్డీవో, ఎమ్మార్వో, కమిషనర్, కూటమి నాయకులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యం: యాగంటి

శ్యామరాజుపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి బట్టు శ్రీను నామినేషన్ లో పాల్గొన్న యాగంటి
టీడీపీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



పల్నాడు బ్యూరో, నవంబర్23 (అక్షరభూమి): పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు అన్నారు. సోమవారం దుర్గి మండలం శ్యామరాజపురం గ్రామ టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా బట్టు శ్రీను, వార్డు సభ్యుల నామినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ హయాంలో టీడీపీ అభ్యర్థులందరూ అఖండ మెజార్టీతో గెలవాలని ఆకాంక్షించారు. ఎంపీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాలతో గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన చేయాలని సూచించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు బొట్టు కోటేశ్వరరావు, దుర్గాగుల ప్రసాదరావు, పలువురున్నారు.

మాచర్ల పట్టణం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలి: బృంగ రమణ

మున్సిపల్ నూతన చైర్మన్ యెనుముల సుష్మాకేశవరెడ్డి, కౌన్సిలర్లకు శుభాకాంక్షలు



పల్నాడు బ్యూరో, నవంబర్23(అక్షరభూమి): మాచర్ల పట్టణం నూతన మున్సిపల్ చైర్మన్ యెనుముల సుష్మా కేశవరెడ్డి, కౌన్సిలర్ల సారథ్యంలో అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని టీడీపీ సీనియర్ నేత బృంగ రమణ అన్నారు. సోమవారం మున్సిపల్ నూతన చైర్మన్, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో ఎంపీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆకాంక్షల మేరకు నూతన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పట్టణ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణంలోని ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజా పాలనకు నాంది పలకాలన్నారు. అనంతరం నూతన చైర్మన్ యెనుముల సుష్మా కేశవరెడ్డిలను ఆయన శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

కెమికల్ ఫ్యాక్టరీ పొగతో ప్రజలకు ప్రాణసంకటం!

- ఆసుపత్రి ఎదురుగానే కాలుష్య కోరలు.. పట్టించుకోని అధికారులు!





అశ్వారావుపేట, నవంబర్ 23 (అక్షర భూమి): అశ్వారావుపేట--ఖమ్మం ప్రధాన రహదారిపై ఉన్న కెమికల్స్ ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న పొగ, దుర్వాసనతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న పొగ పరిసర ప్రాంతాలను కమ్మేస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు.ముఖ్యంగా ఫ్యాక్టరీకి ఎదురుగానే ఆసుపత్రి ఉండటం ఆందోళన కలిగించే అంశంగా మారింది. ఆసుపత్రికి వచ్చే రోగులు, చిన్నపిల్లలు, వృద్ధులు, పరిసర ప్రాంతాల నివాసితులు ఈ పొగ, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. దీర్ఘకాలంగా ఇలాంటి కాలుష్యానికి గురైతే ప్రజల ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం పడుతుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఇంతటి సమస్య ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న పొగపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తక్షణమే తనిఖీలు నిర్వహించి, గాలి నాణ్యతను పరీక్షించాలని కోరుతున్నారు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం కంటే ఫ్యాక్టరీలే ముఖ్యమా? ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అశ్వారావుపేట ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.--అక్షర భూమి రిపోర్టర్

పోలింగ్ సందర్భంగా నవంబరు 26, 29, డిసెంబరు 2న సెలవు : జిల్లా కలెక్టర్



గుంటూరు, నవంబరు 23, అక్షర భూమి. మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ, పొన్నూరు మున్సిపాలిటీలో నవంబర్ 26వ తేదీన పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో స్థానిక సెలవును ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోలింగ్ నిర్వహించే ప్రాంతాల్లో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించడం జరిగిందని చెప్పారు. ఎన్నికలు నిర్వహించనున్న ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాల ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా స్థానిక సెలవు ప్రకటించినట్లు వివరించారు. నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం, 1881 పరిధిలోకి వచ్చే పోలింగ్ ప్రాంతాల్లో సైతం ఇది వర్తిస్తుందని చెప్పారు. ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి వ్యక్తి ఓటు హక్కును వినియోగించుకునే కునేందుకు సెలవును ప్రకటించడం జరిగిందని వివరించారు.

నవంబరు 29, డిసెంబరు 2 పంచాయతీ పోలింగ్ :

నవంబరు 29, డిసెంబరు 2వ తేదీన పంచాయతీ పోలింగ్ జరుగుతున్నందున ఆయా ప్రాంతాల్లో స్థానిక సెలవును ప్రకటించడం జరిగిందన్నారు.

గుంటూరు సమగ్రాభివృద్ధికి నవశకం : మేయర్‌కు ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక అభినందనలు

గుంటూరు, నవంబర్ 23. అక్షర భూమి. గుంటూరు నగరపాలక సంస్థ నూతన మేయర్‌గా కోవెలమూడి లక్ష్మీఅపర్ణ పదవీ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం అత్యంత కోలాహలంగా జరిగింది. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుండి కొత్తగా ఎన్నికైన డివిజన్ కార్పొరేటర్లు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ బయలుదేరారు. బస్టాండ్ వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంలోనే గుంటూరు నగరం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన మైనారిటీల సంక్షేమానికి, ఆర్థిక అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పారు. తూర్పు నియోజకవర్గంలోని మైనారిటీ ప్రాంతాలతోపాటు నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థల ఆధునీకరణకు నూతన మేయర్ కోవెలమూడి లక్ష్మీఅపర్ణ సారథ్యంలో ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తామని అన్నారు.





పండుగలా కదిలారు :

పార్టీ శ్రేణుల నినాదాలు, డప్పు వాయిద్యాల నడుమ భారీ ప్రదర్శనగా బయలుదేరిన ఎమ్మెల్యే నసీర్, తూర్పు నియోజకవర్గ కార్పొరేటర్లు గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ లక్ష్మీఅపర్ణకు ఎమ్మెల్యే నసీర్ పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక అభినందలు తెలియజేసారు.

పగటివేళ తాళం వేసిన ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగల అరెస్ట్. రూ.12.50 లక్షల విలువైన సొత్తు స్వాధీనం





గుంటూరు, నవంబర్ 23. అక్షర భూమి.గుంటూరు జిల్లా కాకుమాను పోలీస్ స్టేషన్ పరిధిలోని గరికపాడు గ్రామంలో పగటివేళ తాళం వేసిన ఇంట్లో చోరీకి పాల్పడిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి, రూ.12.50 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు.గరికపాడు గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ ఇంటికి సెప్టెంబర్ 26న తాళం వేసి పొలానికి వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో భద్రపరిచిన రూ.11.20 లక్షల నగదు, బంగారు ఆభరణాలు, వెండి వస్తువులను దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కాకుమాను పోలీసులు Cr.No.67/2026 U/s 331(3), 305(a) BNS కింద కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ పకుల్ జిందల్ ఆదేశాల మేరకు గుంటూరు సౌత్ సబ్ డివిజన్ ఎస్ డి పి ఓ జి . పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో ప్రత్తిపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి . సుబ్బారావు, కాకుమాను ఎస్ఐ బి . హరికృష్ణ తమ సిబ్బందితో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించారు.ఈ క్రమంలో ఏ 1 కొండపల్లి వెంకటేష్‌ను నవంబర్ 23న ఉదయం 11.45 గంటలకు గరికపాడు--బీకే పాలెం గ్రామాల మధ్య అరెస్టు చేయగా, అతని సమాచారం మేరకు ఏ 2 వావిలాల సాయి బాబు, ఏ 3 రంగిశెట్టి శ్రీనివాసరావులను మధ్యాహ్నం 2.45 గంటలకు గరికపాడు గ్రామంలో అరెస్టు చేశారు.నిందితుల నుంచి రూ.7 లక్షల నగదు, 3 శవర్ల బంగారు నల్లపూసల గొలుసు, 2 శవర్ల బంగారు చెవి కమ్మలు, రెండు జతల వెండి పట్టీలు, ఒక వెండి చైన్ స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ మొత్తం రూ.12.50 లక్షలుగా పోలీసులు తెలిపారు. విచారణలో నిందితులు పగటివేళ తాళం వేసి ఉన్న ఇళ్లను రెక్కీ చేసి చోరీలకు పాల్పడుతున్నట్లు, గతంలో మార్టూరు, నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోనూ నేరాలకు పాల్పడినట్లు వెల్లడైంది. దొంగిలించిన బంగారు ఆభరణాలను కరిగించి విక్రయించేవారని పోలీసులు తెలిపారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన ఎస్ డి పి ఓ జి . పూర్ణచంద్రరావు, సీఐ పి . సుబ్బారావు, ఎస్ఐ బి . హరికృష్ణతో పాటు హెచ్సీలు కె . చిరంజీవి, జేజే నరసింహారావు, పీసీలు ఏ . శ్రీకాంత్, ఎం . అశోక్, టి . శ్యాంసన్, ఎస్. శ్రీను, పి . ప్రసాదరావు మరియు ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ పకుల్ జిందల్, ప్రత్యేకంగా అభినందించారు.

కూటమి పాలనలోనే మైనారిటీల అభ్యున్నతి

నరసరావుపేటలో మైనారిటీల ఆత్మీయ సమావేశంలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు నసీర్, చదలవాడ



గుంటూరు, నవంబర్ 23. అక్షర భూమి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచే మైనారిటీల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ స్పష్టం చేశారు. నరసరావుపేట మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని మైనారిటీ సోదరులతో కూటమి నాయకులు ప్రత్యేక ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు చదలవాడ, నసీర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని, కూటమి ప్రభుత్వం మైనారిటీల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రుణాల మంజూరు, ఉర్దూ పాఠశాలల బలోపేతం, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ వంటి ఎన్నో కీలక నిర్ణయాలను ప్రభుత్వం తీసుకుందని వివరించారు. నరసరావుపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు మునిసిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మైనారిటీ కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పన, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. మునిసిపాలిటీలో అవినీతి రహిత, పారదర్శక పాలన అందాలంటే కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మైనారిటీల పక్షపాతి అని పేర్కొన్నారు. దుల్హన్ పథకం పునరుద్ధరణ, ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనాల పెంపు వంటి సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేశారు. మైనారిటీల భద్రత, గౌరవానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో మైనారిటీలంతా ఏకతాటిపై నిలిచి కూటమికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.

కార్తీక పౌర్ణమికి బాపట్ల తీర ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు: కలెక్టర్ ఆదేశాలు

బాపట్ల(అక్షర భూమి)23.11.26 కలెక్టర్ వినోద్ కుమార్ వి. ఆదేశాల మేరకు, కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 24న భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని సూర్యలంకతో పాటు నిజాంపట్నం, పాండురంగాపురం, ఓడరేవు, మోటుపల్లి తీర ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, సముద్రంలోకి కొంతమేర వరకు వెళ్లేందుకు అనుమతులు కల్పించే లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంది.

ఏఎన్యూ బి ఫార్మసీ, ఎల్ఎల్ఎం ఫలితాలు విడుదల : ఏ. వెంకటేశ్వర్లు



గుంటూరు, నవంబర్ 23. అక్షర భూమి.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సెప్టెంబర్ నెలలో నిర్వహించిన బి ఫార్మసీ మొదటి, నాల్గవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలలో 1055 మంది విద్యార్థులకుక గాను 813 మంది 77.06%తో ఉత్తీర్ణత సాధించినట్లు పరీక్షల నియంత్రణాధికారి ఏ.వెంకటేశ్వర్లు తెలియజేసారు. రీవాల్యుయేషన్కు డిసెంబర్ 02వ తేదీ, కోఆర్డినేటర్ కు 03తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఒక్కో సబ్జెక్టు రీవాల్యుయేషన్ ఫీజు రూ. 2,070, పర్సనల్ వెరిఫికేషన్కు రూ. 2,190గా నిర్ణయించమన్నారు. ఆగస్టులో జరిగిన ఎల్ఎల్ఎం మొదటి, రెండవ సెమిస్టర్ రెగ్యులర్ లో 116 మంది విద్యార్థులకి గాను 95 మంది 81.90% ఉత్తీర్ణులయ్యారన్నారు. రీవాల్యుయేషన్కు డిసెంబర్ 02వ తేదీ, కోఆర్డినేటర్ కు 03వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఒక్కో సబ్జెక్టుకు రీవాల్యుయేషన్ ఫీజు రూ.1,860 పర్సనల్ వెరిఫికేషన్కు రూ.2,190గా నిర్ణయించినట్లు ఏ. వెంకటేశ్వర్లు తెలియజేశారు.

ఎన్టీఆర్ ఆశయాలు, చంద్రబాబు పాలనా స్ఫూర్తితో ప్రజల మన్ననలు పొందేలా పనిచేస్తాం: ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, నవంబర్ 23. అక్షర భూమి.
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ ఆశయాలు, చంద్రబాబు పాలనా స్ఫూర్తితో ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలని నూతనంగా గెలిచిన ఎన్డీయే కూటమి కార్పొరేటర్లకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. సోమవారం గుంటూరు నగరపాలక సంస్థ నూతన మేయర్‌గా కోవెలమూడి లక్ష్మీ అపర్ణ, డిప్యూటీ మేయర్‌తో పాటు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ల ప్రమాణస్వీకార మహోత్సవం సందర్భంగా సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి శ్రేణులు భారీ బైక్ ర్యాలీగా తరలివెళ్లాయి. ఈ సందర్భంగా శ్రీనివాసరావుపేటలోని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఎన్డీయే కూటమి కార్పొరేటర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంకు భారీ ర్యాలీగా తరలి వెళ్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ,నూతనంగా ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ల ప్రమాణస్వీకార మహోత్సవం సందర్భంగా ముందుగా అన్న ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించి, ఆయన ఆశీస్సులు తీసుకుని కార్యక్రమానికి బయలుదేరామని, పరిపాలన అంటే ఎలా ఉండాలో ఎన్టీఆర్‌ను, అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ పాలన ఎలా సాగించాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని



ఆకాంక్షించారు.2024 ఎన్నికల్లో తమపై నమ్మకంతో ఆశీర్వదించిన గుంటూరు నగర ప్రజలు, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎన్డీయే కూటమికి అండగా నిలిచి, అత్యధిక మెజారిటీతో ఘనవిజయాన్ని అందించారని ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు అందించిన ఈ విజయాన్ని బాధ్యతగా భావిస్తూ, రానున్న రోజుల్లో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు సమన్వయంతో పనిచేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సాగిస్తున్న పాలన స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడుస్తూ గుంటూరు నగర అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజల మన్ననలు పొందేలా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు, నూతన మేయర్ కోవెలమూడి లక్ష్మీ అపర్ణ, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్, ఎన్డీయే కూటమి కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మాచర్ల మున్సిపల్ చైర్మన్ యెనుముల సుష్మకేశవరెడ్డికి శుభాకాంక్షలు: యాగంటి

మాచర్ల పట్టణాభివృద్ధికి కృషి చేయాలంటూ సూచన
ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా పాలన సాగాలి



మాచర్ల, నవంబర్23(అక్షరభూమి): మాచర్ల మున్సిపల్ నూతన చైర్మన్ యెనుముల సుష్మా కేశవరెడ్డికి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మున్సిపల్ నూతన చైర్మన్, కౌన్సిలర్ల ప్రమాణస్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ నేపథ్యంలో యాగంటి మున్సిపల్ నూతన చైర్మన్ యెనుముల సుష్మకేశవరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వ ఆకాంక్షల మేరకు ఎంపీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆశీస్సులతో పట్టణాభివృద్ధికి కృషి చేయాలన్నారు. అఖండ మెజార్టీతో గెలిపించిన పట్టణ ప్రజల ఆకాంక్షల మేరకు పాలన చేయాలని సూచించారు. నూతన చైర్మన్, కౌన్సిలర్ల సారథ్యంలో పట్టణం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలన్నారు. అనంతరం నూతన చైర్మన్ యెనుముల సుష్మా కేశవరెడ్డిలను యాగంటి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు పలువురున్నారు.

Printed, Published and Owned by Billa Raju, D.No : 6-12-51/A, Arundelpet, 12/1, Guntur - 522002, Printed at Sowmya Graphics, D.no : 26-36-72, Ankamma Nagar, Guntur

అక్షరభూమి
ద్విభాషా దినపత్రిక
RNI NO: APBIL/2011/37448
Post Regd No. GTR/90/2025-27

బాపట్లలో స్వతంత్ర రాజకీయ శంఖారావం!

అధికార పక్షానికి ప్రజలే బుద్ధి చెబుతారు

ఆరు రోజుల ప్రచారంలో ప్రజల మద్దతు వెల్లువ.. అవినీతి, అక్రమాలపై పోరాటమే లక్ష్యం

చైర్‌పర్సన్‌గా పేర్లి సునీల్ కుమార్‌ను గెలిపించండి.. మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ పిలుపు



బాపట్ల (అక్షర భూమి) 23.11.26 : బాపట్ల పురపాలక ఎన్నికలు రాజకీయంగా రసవత్తరంగా మారుతున్నాయి. అధికార కూటమి తన రాజకీయ బలాన్ని, అధికారాన్ని ప్రయోగిస్తుంటే.. మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ స్వతంత్ర ప్యానల్‌తో ప్రజాక్షేత్రంలోకి దిగారు. పార్టీలు, అధికారాలు, రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా ప్రజల కోసం పనిచేసే పాలన అందించడమే లక్ష్యంగా తాము బరిలోకి వచ్చామని ఆయన స్పష్టం చేశారు. ఆరు రోజులుగా నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని, తమ నిర్ణయం సరైనదేనని ప్రజలే చెబుతున్నారని వెల్లడించారు.తమ ప్యానల్ తరఫున 16 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని, వారిలో 15 మంది గ్యాస్ సిలిండర్ గుర్తుపై, 29వ వార్డు అభ్యర్థి కొట్రా రేవతి ఉంగరం గుర్తుపై పోటీ చేస్తున్నారని తెలిపారు. చైర్‌పర్సన్ అభ్యర్థిగా పార్లే సునీల్ కుమార్ కప్పు సాసర్ గుర్తుపై ఎన్నికల బరిలో ఉన్నారని వివరించారు. నామినేషన్ల దాఖలు చేసిన రోజు నుంచి ప్రతి గడపకూ వెళ్లి స్వతంత్రంగా పోటీ చేయాల్సిన పరిస్థితులను ప్రజలకు వివరించామని చెప్పారు.

ప్రజల ప్రేమకు జీవితాంతం రుణపడి ఉంటా!

2014--19 మధ్య బాపట్లలో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన కృషిని ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదని సతీష్ ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రచారానికి వెళ్లిన ప్రతిచోటా ప్రజలు చూపిస్తున్న ఆప్యాయత, హారతులు, పూలమాలలు, ఘన స్వాగతాలు తనను భావోద్వేగానికి గురిచేశాయని తెలిపారు. తాను ఊహించిన దానికంటే ఎన్నో రెట్లు ఎక్కువ ఆదరణ లభించిందన్నారు. తనపై నమ్మకంతో స్వతంత్ర పోటీ నిర్ణయాన్ని సమర్థించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యల కుప్పగా బాపట్ల.. పట్టించుకునే నాథుడేరి?

ఎన్నో ఏళ్లుగా ఎన్నికలు లేకపోవడం, ప్రజాప్రతినిధులు అందుబాటులో లేకపోవడంతో బాపట్ల పట్టణంలో సమస్యలు పేరుకుపోయాయని విమర్శించారు. దోమల బెడదతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని, మంచినీటి సరఫరా సక్రమంగా లేదని, మురుగుకాలువలు అధ్వానంగా ఉన్నాయని పేర్కొన్నారు. అనేక వార్డుల్లో వీధిదీపాలు వెలగడం లేదని, పారిశుద్ధ్య నిర్వహణ గాడితప్పిందని ప్రజలు తన దృష్టికి తీసుకొస్తున్నారని చెప్పారు. పేద, మధ్యతరగతి ప్రజలు చిన్న ఇల్లు నిర్మించుకోవాలన్నా అనుమతుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని, దళారుల వ్యవస్థ, అక్రమ వసూళ్లతో ప్రజలపై ఆర్థిక భారం పడుతోందని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితులకు ముగింపు పలకాల్సిన అవసరం ఉందన్నారు.

చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపడితే ప్రక్షాళనే!

పేర్లి సునీల్ కుమార్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైతే పురపాలక సంఘంలో సమూల మార్పులకు శ్రీకారం చుడతామని ప్రకటించారు. దోమల నివారణకు ఫాగింగ్, కాలువల శుభ్రతకు ప్రత్యేక కార్యాచరణ, మంచినీటి సరఫరాకు పటిష్ఠ వ్యవస్థ, వీధిదీపాల నిర్వహణ, పారిశుద్ధ్యంపై నిరంతర పర్యవేక్షణ చేపడతామని తెలిపారు. ఇంటి నిర్మాణ అనుమతుల విషయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా పారదర్శక విధానాన్ని అమలు చేస్తామన్నారు.

ప్రజల అనుమతి, అభిప్రాయం లేకుండా ఏ నిర్ణయమూ తీసుకోబోమని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలే ప్రాధాన్యంగా, ప్రజల అభీష్టమే అంతిమ నిర్ణయంగా పాలన సాగిస్తామని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే, ఎంపీల బెదిరింపులకు భయపడాల్సిన పనిలేదు!

ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలిస్తే అభివృద్ధి జరగదంటూ కొందరు నాయకులు ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని సతీష్ ప్రభాకర్ విమర్శించారు. పురపాలక సంఘం అనేది స్థానిక సంస్థ అని, చట్టబద్ధంగా చైర్‌పర్సన్, కౌన్సిలర్లకు కీలక బాధ్యతలు, అధికారాలు ఉంటాయని వివరించారు. ఎమ్మెల్యే, ఎంపీల రాజకీయ ఆదేశాల ప్రకారం మున్సిపల్ పాలన సాగించాల్సిన అవసరం లేదన్నారు.

గతంలో బాపట్ల పురపాలక సంఘానికి పలుమార్లు స్వతంత్ర అభ్యర్థులు చైర్‌పర్సన్‌లుగా ఎన్నికై పాలన అందించిన చరిత్ర ఉందని గుర్తుచేశారు. పార్టీ నాయకుల ఒత్తిళ్లు లేని స్వతంత్ర పాలనలోనే ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఇన్నాళ్లూ గుర్తుకురాని బాపట్ల.. ఇప్పుడే ఎందుకు గుర్తుకొచ్చింది?

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రస్థాయి నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు బాపట్లలో మకాం వేయడంపై ఆయన ఘాటుగా స్పందించారు. ఇన్నాళ్లూ బాపట్ల ప్రజలు గుర్తుకురాలేదా? ఎన్నికలు వచ్చేసరికి ఇంతమంది నాయకులకు పట్టణంపై ప్రేమ ఎందుకు పుట్టుకొచ్చిందని ప్రశ్నించారు. రాష్ట్రస్థాయి నాయకత్వమంతా బాపట్లకు తరలిరావడం వెనుక తమ స్వతంత్ర ప్యానల్‌పై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణే కారణమని వ్యాఖ్యానించారు.

అధికారం ఉందని, వ్యవస్థలు తమ చేతుల్లో ఉన్నాయని ప్రజలను భయపెట్టాలని చూస్తే సహించేది లేదన్నారు. ఎన్ని ప్రలోభాలు పెట్టినా, ఎన్ని ఒత్తిళ్లు తీసుకొచ్చినా ఓటర్లు భయపడవద్దని, ప్రజల పక్షాన తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

బాపట్లను వదిలి వెళ్లే ప్రసక్తే లేదు!

తాను వైసీపీతో రహస్య ఒప్పందం చేసుకున్నానంటూ వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. రాజకీయ పదవుల కోసం బాపట్లను వదిలి వేరే నియోజకవర్గానికి వెళ్లే వ్యక్తిని కాదన్నారు. 2014లోనూ, 2019లోనూ ఇతర ప్రాంతాల నుంచి పోటీ చేయాలనే సూచనలు వచ్చినా బాపట్ల ప్రజలను వదిలి వెళ్లలేదని గుర్తుచేశారు. "ప్రాణమైనా విడుస్తాను కానీ బాపట్లను మాత్రం విడిచిపెట్టను అంటూ తన రాజకీయ నిబద్ధతను స్పష్టం చేశారు.ప్రజా జీవితంలో ఉన్న ప్రతి ఒక్కరూ తమ పనులకు సమాధానం చెప్పాల్సిందేనని, గతంలోనూ, ప్రస్తుతం జరుగుతున్న అవినీతి, అక్రమాలపై ఆధారాలతో ప్రశ్నిస్తానని తెలిపారు. తనపై ఆరోపణలు చేసినా ఆధారాలతో సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నానన్నారు.

28 వార్డుల్లో ప్రజల నిర్ణయానికే ప్రాధాన్యం

తమ ప్యానల్ 16 వార్డుల్లో మాత్రమే అభ్యర్థులను నిలబెట్టిందని, మిగిలిన 28 వార్డుల్లో ప్రజలు తమకు నచ్చిన, అందుబాటులో ఉండే, సేవ చేసే అభ్యర్థులను పార్టీలు చూడకుండా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. అయితే చైర్‌పర్సన్ ఎన్నికలో మాత్రం కప్పు సాసర్ గుర్తుపై పోటీ చేస్తున్న పేర్లి సునీల్ కుమార్‌కు మద్దతుగా క్రాస్ ఓటు వేయాలని కోరారు.బాపట్ల ప్రజలు తీసుకునే నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం కావాలని, డబ్బు, అధికారం, రాజకీయ ఒత్తిళ్లకు ప్రజాస్వామ్య శక్తితో సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. స్వతంత్ర పాలనకు ఒక్క అవకాశం ఇచ్చి బాపట్ల పట్టణాన్ని అవినీతి రహితంగా, పరిశుభ్రంగా, అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకరించాలని అన్నం సతీష్ ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

1,2,3 వార్డుల్లో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, చైర్మన్ అభ్యర్థి సునీల్ కుమార్ ఇంటింటి ప్రచారం



బాపట్ల(అక్షర భూమి)23.11.26బాపట్ల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 1,2,3వ వార్డులలో కూటమి అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఇస్కా సునీల్ కుమార్, బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ స్థానిక వార్డులలో పర్యటించారు. వార్డు కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఇంటింటికీ వెళ్తూ కూటమి మేనిఫెస్టోను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తాతా జయ ప్రకాష్ నారాయణ,వార్డుల కౌన్సిలర్ అభ్యర్థి ,కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

చీరాల మున్సిపల్ చైర్మన్‌గా ఎరిచర్ల హాని స్పందన బాధ్యతల స్వీకరణ



బాపట్ల(అక్షర భూమి)23.11.26 చీరాల మున్సిపల్ చైర్మన్‌గా ఎరిచర్ల హాని స్పందన బాధ్యతల స్వీకరణతో పాటు, నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో లోక్ సభ ప్యానెల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ , చీరాల శాసనసభ్యులు ఎం.ఎం. కొండయ్య ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ కి, కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, చీరాల పట్టణ సమగ్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమష్టిగా కృషి చేయాలని పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ ఆకాంక్షించారు.

తాళ్లపల్లి పీహెచ్సీలో ముగిసిన ఎన్ఎంఏఎస్ తనిఖీలు: డాక్టర్ శ్రీరామ్

పీహెచ్సీ వైద్యులు, సిబ్బందిని అభినందించిన జాతీయస్థాయి అసెసర్లు

ఎన్ఎంఏఎస్ తనిఖీలలో అద్భుత ప్రతిభ కనబరిచిన పీహెచ్సీ



మాచర్ల, నవంబర్23(అక్షరభూమి): మాచర్ల మండలం తాళ్లపల్లి పీహెచ్సీలో ఈనెల 20, 21వ తేదీలలో ఎన్ఎంఏఎస్ బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు.పీహెచ్సీ సూపర్నెంట్ డా. శ్రీరామ్ నేతృత్వంలో పాత భవనంలోనే ఉత్తమ వైద్యం ప్రజలకు అందించి ఎన్ఎంఏఎస్ బృందంచే ప్రశంసలు పొందారు. పీహెచ్సీలో జాతీయస్థాయి ప్రమాణాలు ఉండే విధంగా ఆరోగ్య పర్యవేక్షణ పై వైద్యులు, సిబ్బంది నిరంతరం అందిస్తున్న వైద్య సేవలును అసెసర్లు ప్రత్యేకంగా అభినందించారు. స్కూల్ హెల్త్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు ఆలపించిన గిరిజన సంప్రదాయ పాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పీహెచ్సి వైద్యులు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

మాచర్ల పట్టణాభివృద్ధే ధ్యేయంగా పాలన సాగాలి:కొమెర దుర్గారావు

మున్సిపల్ నూతన చైర్మన్ యెనుముల సుష్మా కేశవరెడ్డి, కౌన్సిలర్లకు శుభాకాంక్షలు



మాచర్ల, నవంబర్23(అక్షరభూమి): మాచర్ల పట్టణాభివృద్ధే ధ్యేయంగా నూతన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల పాలన సాగాలని టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు తెలిపారు. సోమవారం మున్సిపల్ నూతన చైర్మన్ యెనుముల సుష్మా కేశవరెడ్డి, పలువురు కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారంలో ఆయన పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఎంపీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం నూతన చైర్మన్ యెనుముల సుష్మా కేశవరెడ్డిలను ఆయన శాలువాలతో ఘనంగా సత్కరించారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా జిల్లాలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాం

బాపట్ల(అక్షర భూమి)23.11.26 కార్తీక పౌర్ణమి సందర్భంగా జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాలకు స్థానిక భక్తులతో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు, యాత్రికులు వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు విస్తృతంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. పోలీస్ శాఖ సూచనలు, హెచ్చరికలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటిస్తూ సురక్షితంగా సముద్ర స్నానాలు ఆచరించి క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ మేరకు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి పత్రికా ప్రకటన విడుదల చేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని ప్రధాన సముద్ర తీర ప్రాంతాలైన సూర్యలంక, వాడరేవు, రామాపురం తదితర ప్రాంతాలకు బాపట్ల జిల్లాతో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు, యాత్రికులు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాల్లో మొత్తం సుమారు 430 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. సూర్యలంక బీచ్ వద్ద బాపట్ల డీఎస్పీ సీహెచ్. చంద్రమౌళి ఆధ్వర్యంలో 5 గురు సీఐలు, 9 మంది ఎస్ఐలతో పాటు మొత్తం 260 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది, మహిళా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వాడరేవు, రామాపురం బీచ్‌లతో పాటు పొట్టి సుబ్బయ్యపాలెం, మోటుపల్లి ప్రాంతాల్లో చీరాల డీఎస్పీ ఎం.డి. మొయిన్ ఆధ్వర్యంలో 4 గురు సీఐలు, 12 మంది ఎస్ఐలతో కలిపి మొత్తం 166 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని బందోబస్తు విధుల్లో నియమించామన్నారు. వీటితో పాటు జిల్లాలోని దేవాలయాలు, నదీ తీర ప్రాంతాల్లో కూడా అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలత్తకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవడంతోపాటు వాహనాల పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే సముద్ర తీర ప్రాంతాల్లో లైఫ్ జాకెట్లు, రోప్‌లతో సిద్ధంగా ఉండే సివిల్, మెరైన్ పోలీస్ సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. సముద్రంలో ప్రమాదకరమైన లోతులోకి వెళ్లకుండా ముందస్తు హెచ్చరికగా ఎరుపు రంగు జెండాలను ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా ఆ జెండాలను దాటి సముద్రంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తే అడ్రసింగ్ సిస్టమ్ ద్వారా పోలీస్ సిబ్బంది హెచ్చరిస్తూ భక్తులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా డ్రోన్ల ద్వారా సముద్ర తీర ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంచడంతో పాటు, సముద్రంలో నిర్దేశిత ప్రాంతాల్లో పడవల ద్వారా పోలీస్ అధికారులు, సిబ్బంది గస్తీ నిర్వహిస్తున్నారన్నారు.భక్తులు తమ పిల్లలను కూడా పుణ్యస్నానాల కోసం తీసుకువచ్చే సమయంలో వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లలను ఒంటరిగా నీటిలోకి వెళ్లనివ్వకూడదని ఎస్పీ సూచించారు. ఎవరైనా భక్తులు అనుకోకుండా ప్రమాదానికి గురైనా, ఏవైనా సమస్యలు ఎదురైనా వారిని తక్షణమే రక్షించి భద్రత కల్పించేందుకు పోలీస్ యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందన్నారు. పోలీస్ శాఖ సూచించే సూచనలు, హెచ్చరికలు ప్రజల రక్షణ, భద్రత కోసమేనని ప్రతి ఒక్కరూ గుర్తించి వాటిని తప్పనిసరిగా పాటించాలన్నారు. సముద్రపు అలల ఉధృతి, ఆటుపోట్లను గమనిస్తూ, పోలీస్ శాఖ సూచించిన పరిమితుల్లోనే సముద్ర స్నానాలు ఆచరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్దేశించిన లోతు దాటి సముద్రంలోకి వెళ్లకూడదని స్పష్టం చేశారు. భక్తులు జాగ్రత్తలు పాటిస్తూ ఆనందంగా, ఆహ్లాదకరంగా పుణ్యస్నానాలు ఆచరించి క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్పీ కోరారు.ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు సమీపంలోని పోలీస్ సిబ్బందిని సంప్రదించాలని లేదా అత్యవసర సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 112కు, జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8333813228కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.



24వ వార్డులో మంత్రి సత్యప్రసాద్, ఎంపీ కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఇంటింటి ప్రచారం

బాపట్ల(అక్షర భూమి)23.11.26బాపట్ల మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో ఎన్డీయే కూటమి (టీడీపీ–బీజేపీ–జనసేన) ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ , రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మరియు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. 24వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తున్న చింత కిషోర్ కుమార్ కి మద్దతుగా వారు ఓటర్లను అభ్యర్థించారు. వార్డు సమగ్రాభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీ ఎన్నికల గుర్తు అయిన 'సైకిల్' గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అలాగే, బాపట్ల మున్సిపల్ చైర్మన్ పదవికి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరఫున పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థి ఇస్కా సునీల్ కుమార్ ని సైతం ఆశీర్వదించాలని నేతలు విజ్ఞప్తి చేశారు. బాపట్ల పట్టణ రూపురేఖలు మార్చేందుకు, మౌలిక సదుపాయాల కల్పనకు బీజేపీ ఎన్నికల గుర్తు అయిన 'కమలం' (తామర పువ్వు) గుర్తుపై ఓటు వేసి చైర్మన్ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

